వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ ప్రభుత్వమే రావాలి



## కమనీయంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం

:గరుడవాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీనివాసులు స్వామివారి గ్రామోత్సవం వెంట అలరించిన కోలాటం



# ఇది ప్రభుత్వ హత్య

### ప్రభుత్వ దుర్మార్గపు కార్యక్రమానికి ఇది నిదర్శనం
### సుబ్బారావు కుటుంబం ఆత్మహత్యలు దురదుష్టకరం
### కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఆడంగా వుంటుంది
### లక్ష్మిప్రసన్నకు 10లక్షలు ఎక్సిగ్రేషియా:మాజీ మంత్రి కొల్లు రవీంద్రా



ఒంటిమిట్టమార్చి25ప్రబాతవార :

మండలంలోని కోత్తమాదవరంలోని సుబ్బారావుకుటుంబం ఆత్మహత్య చేసుకోవడం దురదుష్టకరమని రాష్ట్ర మాజీ మంత్రి కోల్లు రవీంద్రా తెలిపారు. సోమవారం సాయంత్రం తెలుగుదేశంపార్టీ నాయకులు సుబ్బారావు కుటుంబాన్నిపరామర్శించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ సుబ్బారావు కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం మనసును కలిచి వేసిందన్నారు.తన తండ్రి ఆస్తి వుంది కదా అని అనుకుంటే రెవెన్యూ ఆదికారులు తారుమారు చేశారు.ఇంత జరిగినా ప్రభుత్వం నుంచి ఎఒక్కరూ రాలేదు.సుబ్బారావు తండ్రి పేరు న వున్న

భూమికి అన్ని వున్నాయి. పియం కిసాన్ డబ్బులు కూడా పడ్డాయి.రెవెన్యూ ఆదికారులు దుర్మార్గపు చర్య ఇది. ప్రభుత్వం భూహక్కు చట్టం తీసుకురావాలని చూచింది. ఈ చట్టం వస్తే ఎక్కడా సెంటు భూమి కూడా వుండనీవ్వరు.రాష్ట్ర ప్రభుత్వం బలహీన వర్గాలపై కుట్ర పన్నుతున్నది. ప్రొద్దుటూరులో చేనేత కార్మికుడు నందం సుబ్బయ్యను అతి కిరాతంగా చంపారు. ఇలా సుమారు 100మంది పోట్టన పెట్టుకున్నారు.ఈ పేద కుటుంబం దిక్కులేనిని ఆయిపోయింది.చంద్రబాబునాయుడు తమను ఇక్కడి పంపారు. ఆ అమ్మయికి ధైర్యాన్ని ఇవ్వండి అన్నరు. తనకు భరోసా ఇవ్వండి అన్నరు.ఆలాగే ఈరోజు నారా లోకేష్ కుడా పోన్‌లో ఆ అమ్మయితో మాట్లాడారు.పార్టీ తరుపున అమ్మయిని చదివిస్తాం,ఉద్యోగం కల్పిస్తాం తిరిగి ఆ భూమిని రికార్డులతో సహా ఇస్తామని తెలిపారు.పార్టీ తరుపున 10లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని తెలిపారు. చేనేత వ్యవస్దను ప్రభుత్వం నిర్వీర్యం చేసింది.తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత బిసి రక్షణా చట్టాని తీసుకోస్తామని మాజీ మంత్రి రవీంద్రా తెలిపారు. అనంతరం పార్టీ నాయకులు శ్రీనివాసులు రెడ్డి,రాజంపేటఇన్‌చార్జి చెంగల్‌రాయుడు, పార్లమెంట్ అద్యక్షుడు జగన్‌మోహన్‌రాజు తదితరులు ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు దేశం పార్టీనాయకుడుగోవర్దన్,హరిప్రసాద్,ట్రాన్స్ ఫారం శ్రీనివాసులు, మండల టిడిపి నాయకులుకోమరా వెంకటనరసయ్య, డాక్టర్ మదుసూదన్‌రెడ్డి,బొబ్బిలిరాయుడు, నరసింహారెడ్డిఈశ్వరయ్య తదతరులుపాల్గోన్నారు.

## తంబళ్లపల్లెలో టిడిపి జెండా ఎగురవేద్దాం

### ఎమ్మెల్యే అభ్యర్థి జయచంద్రారెడ్డి



మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్ఫూర్తితో ఎన్నికల్లో తంబళ్లపల్లెలో టిడిపి జెండా ఎగురవేద్దామంటూ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం మొలకలచెరువు పార్టీ కార్యాలయంలో తంబళ్లపల్లె, మొలకలచెరువు, కురబలకోట మండలాల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులతో ఆయన వేర్వేరు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ప్రతి కార్యకర్తల తన అన్నదమ్ములతో సమానమని మీకెలాంటి కష్టం వచ్చిన అహర్నిశలు అందుబాటులో ఉండి ఆదుకొంటానన్నారు. ప్రతి ఒక్కరూ బేధాభిప్రాయాలు మరిచి ఐక్యమత్యంతో పనిచేసి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి తీసుకురావాలన్నారు. కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తు ఉండేలా చూస్తానన్నారు. చంద్రబాబునాయుడు వర్క్‌షాపులో ఇచ్చిన హామీలను కార్యకర్తలకు వివరించారు. టిడిపి, జనసేన, బిజెపి నాయకులతో సమన్వయం చేసుకొని ఎన్నికల్లో విజయం పొందడానికి కృషి చేయాలన్నారు. వైకాపా అరాచకాలకు బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో పర్వీన్‌తాజ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### చంద్రబాబు సభను
# విజయవంతం చేయండి
### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా



మదనపల్లె, మార్చి 25 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 27న బుధవారం మదనపల్లెలో చేపట్టే బహిరంగసభను విజయవంతం చేయాలని మదనపల్లె నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్‌బాషా కోరారు. సోమవారం ఆయన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరుజిల్లా పర్యటనలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పుత్తూరు నుంచి హెలిక్యాప్టర్‌లో మదనపల్లెకు విచ్చేస్తున్నారన్నారు. బుధవారం సాయంత్రం 5 గంటలకు మదనపల్లెకు విచ్చేస్తారన్నారు. 6.30గంటలకు బెంగుళూరు బస్టాండులోని ఇఫ్తార్ విందులో పాల్గొని 6.45గంటలకు బహిరంగసభలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గంలోని బిజెపి, జనసేన, తెలుగుదేశం పార్టీలకు చెందిన కార్యకర్తలు, నాయకులు చంద్రబాబుసభకు విచ్చేసి విజయవంతం చేయాలన్నారు. అరాచకాలకు పాల్పడుతున్న వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడుతున్నాయన్నారు. చంద్రబాబునాయుడు బహిరంగసభలో మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించనున్నట్లు తెలిపారు. టిడిపి అధికారంలోకి వస్తే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ఉన్న మదనపల్లె అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును ఎన్నుకోవాలన్నారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, నీలకంఠ, ఎస్ఎం.రఫి, జేసిబి ఈశ్వర్‌నాయుడు, మధుసూదన్‌రెడ్డి, తిరుమల వేణు, చిప్పిలి గురునాథ్‌యాదవ్, నాగూర్‌వల్లి, షంషీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రొద్దుటూరు అభివృద్ధిపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలి

### టిడిపి అభ్యర్థి నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 25, ప్రభాతవార్త: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ప్రొద్దుటూరు నియోజకవర్గానికి అభివృద్ధి ఏమి చేశావో ప్రజలకు సీఎం జగన్ సమాధానం చెప్పాలని టిడిపి అభ్యర్థి మాజీ ఎమ్మెల్యేనంద్యాల వరదరాజుల రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సాయంత్రం తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు నెరవేర్చావోప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గం ఈ ఐదేళ్ల కాలంలో ఎలాంటి అభివృద్ధి నోచుకోలేదని తిరిగి రెండోసారి అవకాశం ఇవ్వాలని ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరుకు వస్తున్న సీఎంజగన్ స్పష్టం చేయాలన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం 516కోట్లతో అభివృద్ధి పనులకు శిలాఫలకాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. పట్టణంలో ఉన్న డివైడర్లను తొగించి నూతన డివైడర్లు వేయడం మున్సిపల్‌నిధులను దుర్వినియోగం చేసేందుకే అని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 55కోట్లతో మార్కెట్ నిర్మాణం చేపట్టడం ఎమ్మెల్యే అవినీతికి నిదర్శనం అనానసరు. జగన్ సాగునీటి ప్రాజెక్టులను రాష్ట్రంలోవిస్మరించారన్నారు. పోలవరం లాంటి ప్రాజెక్టులను తుంగలో తొక్కారన్నారు. కేవలం మరోసారి ప్రజలకు మభ్యపెట్టేందుకే మరొక ఛాన్స్ ఇవ్వాలని జగన్ ప్రజలను అబ్యర్థించడం సిగ్గుచేటన్నారు. జగన్ పాలనలో అరాచకాలుఅవినీతి దోపిడి తప్ప రాష్ట్ర అభివృద్ధికి ప్రజలకు చేసింది ఏమి లేదన్నారు. లక్షల కోట్లు అప్పుల రాష్ట్రాన్ని కూరుకుపోయేలా పాలన కొనసాగించిన జగన్ పాలించే హక్కు కోల్పోయారు అన్నారు. జగన్ పాలనపై ప్రజలు విసిగివేసారి పోయారని గద్దె దింపేందుకు సిద్ధంగా ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో టీడిపి నాయకులునంద్యాల రాఘవరెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, తాటి శ్రీనివాసులుయాదవ్, కోటవీధి దస్తగిరితదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి ఆకలి గుర్తించడానికే ఉపవాసాలు

### - ఇఫ్తార్ విందులు మతసామరస్యాన్ని పెంపొందిస్తాయి
### - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి





రాయచోటిటౌన్, మార్చి 25, ప్రభాత వార్త :

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని బేపారి జాఫర్ అలి ఖాన్ ముస్లింలకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం రాయచోటి ఎస్ఎన్ కాలనీలోని బాలాజీ ఆలయ వీధిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాయచోటి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లింలందరినీ ప్రేమగా పలకరించి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మైనార్టీ సోదరులందరికీ తన చేతుల మీదుగా భోజనాలు వడ్డించారు. అనంతరం రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూరంజాన్‌నెలలోజరిగే ఇఫ్తార్ విందులు ఆత్మీయతకు మతసామరస్యాన్ని తెలుపుతాయన్నారు. పరస్పర ధోరణికి, విశాల ఆలోచనా దృకృదానికి ఇఫ్తార్ విందులు నిదర్శనమన్నారు. పవిత్ర ఆరాధనలకు ధార్మిక చింతనకూ, దైవశక్తికి, క్రమశిక్షణకూ దాతృత్వానికి రంజాన్ నెల అలావాలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండిపల్లి లక్ష్మిప్రసాద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి కుమారుడు రాహుల్‌రెడ్డి, మైనార్టీ సీనియర్ నాయకులు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైసీపీ పాలనలో ప్రతి ఇంటా సంతోషం

### - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి జన నీరాజనాలు- సంబేపల్లెలో ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

సంబేపల్లె, మార్చి 25, ప్రభాతవార్త: వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటా సంతోషాలు వెలిశాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లె మండలం దుద్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, రాయలసీమ విద్యా సంస్థల అధినేత ఆనంద్‌రెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు బసిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పలికారు. మండలంలోని మోపురంపల్లి, బండివాండ్లపల్లె, కొత్తపల్లె, కోటకాడపల్లె, బైనేని వాండ్లపల్లె తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు



జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

**జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!**

201 ఫిర్యాదులకు 199 పరిష్కారం
-రూ.18,15,420 నగదు,
రూ.9,53,170 ల విలువైన
లిక్కర్, ఇతర వస్తువుల సీజ్

4లో

# సంక్షేమం, అభివృద్ధి తోనే తాను ఓటు అడుగుతా

### నాలుగేళ్లపాటు ప్రజలకు అందుబాటులో లేని వరదకు ఓటు అడిగే నైతికత లేదు
### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, మార్చి 25, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రజలకు చేసిన సంక్షేమం, అభివృద్ధి చెప్పి తాను ఓటు అడుగుతానని,నాలుగున్నర సంవత్సరాలు ప్రజలకు అందుబాటులో లేని వరదకు ఓటు అడిగే నైతికత ఉందా అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రశ్నించారు. సోమవారం స్థానిక 30వ వార్డులో కౌన్సిలర్ మీగడ దీప్తి వైసీపీసీనియర్ నాయకులు ధనియాగ గంగిరెడ్డి, మీగడ చంద్రశేఖర్ రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే రాచమల్లుతో పాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగావైసీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, ప్రొద్దుటూరు నియోజకవర్గం అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైయస్సార్ కాంగ్రేస్ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని వారు అభ్యర్థించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల ద్వారా 1700కోట్లు నేరుగా మహిళల ఖాతాలలో నగదు యజమ చేసి మహిళల ఆర్థిక స్వావలంభన దిశగా పాలన కొనసాగించామన్నారు.అలాగే ప్రొద్దుటూరు నియోజకవర్గంలో వేగవంతంగా జరుగుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. వీటిని ప్రజలకు వివరించి తాను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయమని అభ్యర్థిస్తామన్నారు. కానీ టిడిపిఅభ్యర్థి వరదరాజుల రెడ్డి గత నాలుగున్నర సంవత్సర కాలంలో ప్రజల కష్ట సుఖాలలో తోడు లేకపోగ కనీసం ప్రజలకు అందుబాటులో లేదని విమర్శించారు. 2014-19 చంద్రబాబు పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలోచేసిన అభివృద్ధిని ప్రజలకు జరిగిన మేలు ఏమిటో వివరించి ఓటు అడిగే నైతికత వరదకు ఉందా అని ప్రశ్నించారు. తాము చేసే సంపాదన తన సోదరుడు కిరణ్‌రెడ్డి చేసిన రియల్‌ఎస్టేట్ వ్యాపారంతోనేనని వివరించారు. వ్యవసాయం చేసుకునే రైతు అని చెప్పుకునే వరదకు రాబోయే ఎన్నికల్లో 50 నుండి 60కోట్లు ఖర్చు చేస్తున్నారే ఆ సొమ్ము ఎక్కడిదని ప్రశ్నించారు. వరద కుమారుడు కొండారెడ్డి వ్యాపారం చేసి సంపాదిస్తే తన సొదరుడుకిరణ్ రెడ్డి వ్యాపారం చేసి సంపాదించకూడదా అని నిలదీశారు. గతంలో అధికారంలో ఉన్న కాలంలో ఎలాంటి అవినీతి అసాంఘీక కార్యకలాపాలు చేయలేదని చెప్పగలరా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌ఛైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్ పాతకోట బంగారు మునిరెడ్డి, ఆయిల్‌మిల్ ఖాజా, స్థానిక వైసీపీ నాయకులు ధనియాల గంగాధర్ రెడ్డి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్, వైసీపీ నాయకులుబలిమిడి చిన్న రాజు, షేక్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసం యువ నాయకుడు గిరిబాబు ప్రచారం



కలికిరి, మార్చి 25, ప్రభాతవార్త: పీలేరు నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపుకోసం తెదేపా యువ నాయకుడు మద్దెల గిరిబాబు ప్రచారం నిర్వహించారు. వాల్మీకిపురం మండలం చింతపర్తి పంచాయతీ చారావాండ్లపల్లెకు చెందిన మద్దెల గిరిబాబు ఎంబీఏ పూర్తి చేశారు. గ్రామీణ ప్రజలకు తన వంతు సేవ చేయాలనే దృక్పథంతో పుంగనూరు తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉంటూ తెదేపాలో చేరాడు. ఇటీవల చారావాండ్లపల్లెలో జరిగిన బాబు స్యూరిటీ భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి వవెంట నడిచి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి కిశోర్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోటర్లను కోరారు. ఈ సందర్భంగా ప్రభాతవార్త గిరిబాబును పలకరించగా కిశోర్‌కుమార్‌రెడ్డిని అత్యధిక బారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపంచాలనేదే తమ ఆశయమన్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

రామాపురం, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని బండపల్లి పంచాయతీ ఐరస్ హోటళ్లో ఓనర్ వాహనానికి డ్రైవరుగాను సర్వర్‌గాను పని చేస్తున్నాడు. ఈనెల 17వ తేదీ ఒంటిపై పెట్రోలు పోసుకొని రిమ్స్‌లో చికిత్స పొందుతూ సోమవారం గురుకొండ మౌలాలి(32) మృతి చెందినట్లు ఎస్సై వి.ఎల్ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## ఘనంగా నీలకంఠరావుపేట దర్గా ఉరుసు

రామాపురం, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని నీలకంఠరావుపేట పంచాయతీ సమీపంలోని శ్రీసాయినగర్‌లో వెలసిన సమర్థ సద్గురు దర్గా స్వామీజీ వారి ఆశ్రమంలో శ్రీశ్రీశ్రీ సద్గురు హాజరత్ దర్బార్ అలీషావలీ, రహమతుల్లా అలైబాబా శ్రీ జలీల్ మస్తాన్ వలీ బాబా ఉరుసు ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ ఉరుసుకు చుట్టుపక్కల గ్రామల వారు మొక్కుబడి ఉన్న వారు జెండాలతో పక్కీర్లు విన్యాసాలతో దర్గా వద్దకు జెండాలు చేరుకున్నాయియి. మండలంలోని ప్రజలు కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఖవ్వాలకీ హిందూ, ముస్లిం సోదర సహకారంతో గొప్ప ఖవ్వాలీ పోటీ జరిగింది. ఉరుసులో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. లక్కిరెడ్డిపల్లి సీఐ గంగాధర్‌బాబు, రామాపురం ఎస్సై వీఎల్ ప్రసాద్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమితోనే రాష్ట్రష అభివృద్ధి

### - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డా.పాలగిరి శ్రీనివాసకుమార్‌రాజు

రాయచోటి గ్రామీణ, మార్చి 25, ప్రభాతవార్త: టీడీపీ, ఎన్డీఏ కూటమిలో భాగంగా రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని జిల్లా వాసులు ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి డా.పాలగిరి శ్రీనివాసకుమార్‌రాజు కోరారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా సేవలందించిన వ్యక్తిని ఎంపీగా గెలిపిస్తే జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు.. పేదరికం లేని దేశాన్ని నిర్మించాలనే ఎన్డీఏ మన రాష్ట్రానికి చాలా అవసరమని, కేంద్రంలో ఎన్డీఏ కూటమికి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ఓటు వేసి గెలిపించి అటు దేశ అభివృద్ధిలో ఇటు రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా వాసులకు శ్రీనివాస్ కుమార్ రాజు విజ్ఞప్తి చేశారు.

## భక్తి శ్రద్ధలతో హోలీ వేడుకలు

పీలేరు, మార్చి 25 ప్రభాతవార్తః పట్టణంలో హోలీ వేడుకలను సోమవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈసందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూఈపండుగను సత్యయుగం నుంచి



జరుపుకుంటున్నట్లుహిందూపురాణాలు చెబుతున్నాయన్నారు. హోలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనదని అర్థమని తెలిపారు.హోలీని హోళికా పుర్ణిమ గా కూడా వ్యవహరిస్తారని ఏటా పాల్గుణమాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈపండుగ ముఖ్యమైన హిందూ పండుగల్లో ఒకటన్నాఉ. దీన్ని రంగుల ప్రేమ వసంతాలు పండుగగా జరుపుకుంటారని తెలియజేవారు. పీలేరు నియోజకవర్గంలో బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో హోలీ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని మార్వాడీలు కూడా రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాల మధ్య ఈవేడుకలు జరుపుకున్నారు.

# వైఎస్సార్ సీపీని బలోపేతం చేయండి

## ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

కేవి.పల్లె, మార్చి 25 ప్రభాతవార్తః మండలంలో మే నెలలో జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీని బలోపేతం చేయవలసిందిగా పీలేరు నియోజ కవర్గ ఎమ్మెల్యేచింతల రామచంద్రారెడ్డి కోరారు. సోమవారం మండలంలోని గ్యారంపల్లె పంచాయతీ గ్యారంపల్లె కస్పా, శీనప్పగారిపల్లె, కొత్తపల్లె, సంకేనిపైపల్లె, శెట్టిపల్లెవారిపల్లె గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జీవి. శ్రీనాథరెడ్డి, సతీష్‌కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ వెంకటరమణారెడ్డి, యూత్ కన్వీనర్ గజ్జల శీనురెడ్డి, సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, నాయకులు, మండల స్థాయి నాయకులు తదితర వైకాపా నాయకులు, కార్యకర్తలు పల్గొన్నారు.



## కేవి.పల్లెలో పోలీసుల కవాతు

కేవి.పల్లె, మార్చి 25 ప్రభాతవార్తః సార్వత్రిక ఎన్నికల సందర్భంగా రాయచోటి డీఎస్పీ మహబూబ్‌బాషా ఆదేశాల మేరకు కేంద్ర బలగాలతో కలిసి కేవి.పల్లె పోలీసులు గర్నిమిట్టలో కవాతు నిర్వహించారు.రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు తమ శాఖ సిద్దంగా ఉందని,శాంతిభద్రతలకువిఘాతం కలిగించేటటువంటి చర్యలను ఉపేక్షించబోమన్నారు. మండలంలోని నూతనకాలువ, బొప్ప సముద్రం, గాలివారిపల్లె, దిన్నెమీదపల్లె, తిమ్మాపురం, గర్నిమిట్ట గ్రామాలలో కవాతు నిర్వహించారు. ఈకార్యక్రమంలో కలకడ సీఐ శ్రీనివాసులు, ఎస్సై రహీముల్లా, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



## సూపర్‌సిక్సు పథకాలపై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ

### తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి

పీలేరు, మార్చి 25 ప్రభాతవార్తః బాబుషూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ మరియు శంఖారావం బాబుసూపర్‌సిక్సు కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని తువ్వపల్లె గ్రామంలో తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. సోమవారం మండలంలోని తువ్వపల్లెలో ఇంటింటికి తిరిగి సూపర్‌సిక్సు పథకాలు గురించి ప్రజలకు వివరించి వారికి కరపత్రాలను పంపిణీ చేసి తెదేపాను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. పేద సామాన్య మధ్యతరగతి కుటుంబాలను సంపన్నులను చేసే బాధ్యత తెదేపా తీసుకుంటుందన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి తెదేపాలోకి పలువురు చేరిక

## ఎంపీటీసీతో సహా జాతీయనేత సమక్షంలో చేరిక



పీలేరు, మార్చి 25 ప్రభాతవార్తః పట్టణంలోని కోటపల్లె బండ్లవంక, గరుడాద్రినగర్‌కు చెందిన యువత వైసీపీ నుంచి తెదేపాలోకి భారీగా చేరారు.ఎంపీటీసీ అమరనాధరెడ్డితో పాటు 50 మంది యువత కిశోర్‌కుమార్‌రెడ్డి సమక్షంలో తెదేపా కండువాలు కప్పుకున్నారు. వారిని జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలకు పట్టణంలో వైసీపీ నాయకులపై నమ్మకం లేక బయట నుంచి నాయకులకు ఇన్‌చార్జి ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. వైసీపీ అవినీతి పాలన పారద్రోలి స్వచ్ఛమైన సంక్షేమ పాలన అందించడమే తెదేపా ధ్యేయమన్నారు. తెదేపా మీద అభిమానం, మామీద నమ్మకంతో ఆకర్షితులై పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అండగా ఉండి అందరిని ఆదుకోవడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సురేంద్రనాథరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జునరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, మహమ్మద్ షఫీ, మురళి, వెంకటసుబ్బయ్య, బీసీ రెడ్డెప్ప, చరిత సుబ్రమణ్యంస్వర్ణలత, రెడ్డివాణి, స్వర్ణ, మల్లికార్జున, రిజ్వాన్, కార్తీక్, జాషువా, సురేంద్ర, శివ, సర్దార్‌బాషా, సాయి తదితరులు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# వైసీపీ పాలనలో ప్రతి ఇంటా సంతోషం

## - ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి జన నీరాజనాలు

## - సంబేపల్లెలో ఎన్నికల ప్రచారానికి విశేష స్పందన

సంబేపల్లె, మార్చి 25, ప్రభాతవార్త:

వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి ఇంటా సంతోషాలు వెలిశాయని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం సంబేపల్లె మండలం దుద్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, రాయలసీమ విద్యా సంస్థల అధినేత ఆనంద్‌రెడ్డి, గొర్ల రమేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు బసిరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డి తదితర నాయకులతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు నీరాజనాలు పలికారు. మండలంలోని మోపురంపల్లి, బండివాండ్లపల్లె, కొత్తపల్లె, కోటకాడపల్లె, బైనేని వాండ్లపల్లె తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించడంతో విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు జగనన్న ఇచ్చిన హామీలు నెరవేర్చారని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్యశిబిరం

కమలాపురం, మార్చి 25, ప్రభాతవార్త: కమలాపురం పరిసర ప్రాంత ప్రజలకు బ్యాక్వర్డ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ (బీసీడీఎస్) మదర్ థెరిసా సేవా సమితి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో అభిలాష్ నేత్ర వైద్యశాల వైద్యులచే మార్చి 27 బుధవారం స్వామి వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూలు నందు ఉదయం 9 గంటలకు ఉచిత నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ట్రస్ట్ ఛైర్మన్ జూటూరు విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉచిత వైద్యశిబిరానికి డా.ఎస్.గురుమూర్తి రోగులకు పరీక్షలు చేసి ఉచితంగా మందులు మరియు కంటి అద్దాలు పంపిణీ చేస్తామన్నారు. మండల ప్రజలు ఈ వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## తేనె టీగల దాడిలో వ్యక్తి మృతి

కమలాపురం, మార్చి 25, ప్రభాతవార్త: గొల్లపల్లె గ్రామంలో ఉపాధి హామీ కూలీ గురివిరెడ్డి గారి గంగిరెడ్డిని తేనె టీగలు దాడి చేయడంతో తోటి కూటీలు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పౌర్ణమి సంధర్భంగా చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

ప్రొద్దుటూరు, మార్చి 25, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పట్టణంలో కొన్ని నెలలుగా సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో ప్రతి శనివారముమరియు ప్రతి పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా సోమవారం పౌర్ణమి సంధర్భంగా రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్ సమీపంలోని చిన్నమ్మ పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గరఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా అన్నదాన కార్యక్రమంలో సుమారు 400మంది భోజనం చేసి సద్వికృతులే వ్యక్తం చేశారు. ఎంతో రుచికరమైన భోజనం సదుపాయాన్ని కల్పిస్తున్న



చల్లా రాజగోపాల్ అభినందనీయుడని వారు కొనిఆడారు. ఈ కార్యక్రమంలోచల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాసయాదవ్, సీతంపల్లి రమణ, బోడెం ప్రసాద్, నల్లం రవిశంకర్, జయచంద్ర, యేసునాథరెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై సదస్సు



దువ్వూరు, మార్చి 25, ప్రభాతవార్త: రిజర్వ్ బ్యాంక్ వారి సహకారంతో హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక శంకరాస్ హైస్కూల్ నందు ఆర్థిక అక్షరాస్యతపైన అవగాహణ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ఏపీజీబీ రిటైర్డ్ మేనేజర్, కౌన్సిలర్ ఎల్‌జీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అవైనెర్స్ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు, రైతులు, వ్యాపారస్థులు, రైతుసంఘంఅధ్యక్షులు వీరనారాయణరెడ్డి, ఓబన్న, తదితరులు పాల్గొన్నారు.

## మజ్జిగ పంపిణీ చేసిన రామ్ చరణ్ అభిమానులు



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 25, ప్రభాతవార్త: ప్రొద్దుటూరు పద్మభూషన్ మెగాస్టార్ పవర్‌స్టార్ ఫ్రెండ్స్ సేవాసమితి మరియు రాష్ట్ర రామ్ చరణ్ యువశక్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినవారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక శివాలయం సెంటర్‌లో వేసవి సంధర్భంగా బాటసారులకు మజ్జిగ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మెగా ఫ్యామిలీ అభిమానులు రామారావు, జిలాని బాష, షరీఫ్(టైర్లు),మధు చిరు రాయల్, బాబూరావు, చిన్న, పల్లా రఘు, వేణు, రాము, ఇమామ్, శంకర్, సుబ్బయ్యలు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్ ప్రభుత్వమే రావాలి

బ్రహ్మంగారిమఠం, మార్చి 25 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు మరింత అభివృద్ధి చెందాలంటే మరళా రా ష్ట్ర ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డికి అవకాశంకల్పించాలని మైదుకూరు శాసనసభ్యులు శెట్టిపల్లి రఘురామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని



ముడమాలపంచాయతీ నందు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. . ప్రజలు అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ఆర్థికంగా ఎదగాలంటే మళ్లీ వైసీపీని గెలిపించాలన్నారు. . ఓడిపోతామనే ఉద్దేశ్యంతో టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలను కలుపుకుని పోతోందన్నారు. లబ్ది పొందిన ప్రజలు జగన్‌కు మరో అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంఓల జడ్పీటీసీ రామగోవిందరెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, సహకార పరపతి బ్యాంక్ ఛైర్మన్ నేలటూరి సుబ్బారెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు మేకల రత్నకుమార్ యాదవ్, పంచాయతీల సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు , వైసీపీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## . రైతుల కడుపు కొట్టడం

## అధికారులకు న్యాయం కాదు-ఏవి రమణ

చాపాడు, మార్చి 25, ప్రభాతవార్త: విద్యుత్ అధికారుల ఆకస్మిక నిర్ణయాలతో రైతుల కడుపు కొట్టడం సరైనది కాదని రైతే సేవాసమితి జిల్లా అధ్యక్షుడు ఆవుల వెంకటరమణ తెలిపారు. ఈ సంధర్భంగా మండల పరిధిలోనివెదురూరు, రాజుపాళెం గ్రామాలలో విద్యుత్ అధికారులు తీసుకున్న ఆకస్మిక నిర్ణయంతో పంట దశ పూత, పిందె దశలో ఉన్నప్పుడు నీటిని కట్టేందుకు విద్యుత్ సరిపడే విధంగా లేకుండ అనాలోచిన నిర్ణయాల వల్ల రైతులుఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఒక వైపు వర్షం కురవగా రైతు కరువుతో అల్లాడిపోతుంటే విద్యుత్ విశయంలో ఇలా వ్యవహరించడం సరైనది కాదన్నారు. కావున విద్యుత్ అధికారులు 7గంటల కరెంట్ విధాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు శ్రీధర్‌బాబు, గోపాల్ రెడ్డి, తిరుపతి, నరసింహా, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖను మాదకద్రవ్యాల మాఫియా రాజధానిగా మార్చే ప్రయత్నం చేస్తున్న జగన్

ప్రొద్దుటూరు, మార్చి 25, ప్రభాతవార్త: విశాఖను మాదకద్రవ్యాల మాఫిగా రాజదానిగా మార్చే ప్రయత్నం సీఎం జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్నారని టిడిపి యువ నాయకులు నంద్యాల కొండారెడ్డి విమర్శించారు. సోమవారం స్థానికటీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖను పాలనా రాజధానికిగా మారుస్తానని చెప్పిన సీఎం జగన్‌మోహన్ రెడ్డి మాదకద్రవ్యాల మాఫియాకు అడ్డాగా మారుస్తున్నారని విమర్శించారు. జగన్‌డ్రగ్ మాఫియా యువత భవిత చిదిమేస్తున్నారని అన్నారు. ఇటివల వైజాగ్‌లో దొరికిన మాదకద్రవ్యాల కేసుతో సంబంధం ఉన్న కూనం పూర్ణచంద్రరావు వైసీపీ సీనియర్ నాయకుడని, కూనం కుటుంబం మొత్తం వైసీపీవ్యవస్థాపక సభ్యులు అన్నారు. వీరితో పాటు వైసీపీ ముఖ్య నాయకులు విజయసాయిరెడ్డి బ్రెజిట్ దేశాధ్యక్షుడికి ట్వీట్ చేశారని, ఈ మాదకద్రవ్యాలు కూడ బ్రెజిల్ నుండే వచ్చాయని వివరించారు. ఈ కేసులో వైసీపీ ప్రమేయంలేకుంటే సీబీఐ అధికారుల విధులకు ఏపీ ఉన్నతాధికారులు ఎందుకు ఆటంకాలు కల్పించారో తెలపాలన్నారు. తెలుగుదేశం అధికారంలో పెట్టుబడులు ఆకర్శణలె నెంబర్1లో ఉన్న ఏపీని జగన్‌రెడ్డి గంజాయి డ్రగ్‌మాఫియాలోప్రధమస్థానం వచ్చేలా చేశాడని విమర్శించారు. 2019 ఎన్నికల్లో కూడ వివేకా హత్యను ప్రత్యర్థి టిడిపి నాయకులు చేశారని టిడిపికి అంటగట్టే ప్రయత్నం చేసిందని విమర్శించారు. జగన్ పాలనకు రాష్ట్ర ప్రజలు విసిగి పోయారనిరాబోయే సార్వత్రిక ఎన్నికలలో తమ ఓటు ద్వారా బుద్ధి చెబుతారని తెలిపారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరిస్తే వరద అభివృద్ధిని వివరిస్తాం-నంద్యాల వరదరాజుల రెడ్డిగతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేగా, ప్రస్తుతం అధికార పార్టీ ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి చేసిన అభివృద్ధిని తెలిపితే తాము కూడ గతంలో 25సంవత్సరాల వరదరాజుల రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధిని వివరించేందుకుసిద్ధమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తేదేపా పట్టణ



## బైక్ దొంగతనంపై కేసు నమోదు-సీఐ దస్తగిరి

ముద్దనూరు, మార్చి 25, ప్రభాతవార్త: స్థానిక రైల్వేస్టేషన్ నిలయంలో శుక్రవారం రైల్వేస్టేషన్‌లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహణం దొంగతనానికి గురెనట్లు బాధితుడు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా,సీఐ దస్తగిరి కేసు నమోదు చేశారు. సీఐ దస్తగిరి తెలిపిన వివరాల మేరకు జమ్మలమడుగు నాగలకట్ట వీధికి చెందిన శ్రీకాంత్ రెడ్డి ముద్దనూరు రైల్వే నిలయంలో విధులు నిర్వహిస్తూ తన ద్విచక్ర వాహనాన్ని శుక్రవారంరైల్వే నిలయంలో పార్కింగ్ చేసి విధుల అనంతరం రాత్రి వచ్చి చూడగా తన ద్విచక్ర వాహణం కనపడక పోవుసరికి చుట్టుప్రక్కల వెతికిన ఫలితం లేకపోవడంతో సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో శ్రీకాంత్ ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దస్తగిరి పేర్కొన్నారు.

# ఎన్డీఏ కూటమిని వైసీపీని ఓడిద్దాం

## ఇండియా కూటమి పార్టీల గెలుపుకు కషిచేద్దాం

## సీపీఐ జిల్లా కార్యదర్గ సభ్యులు సాంబశివ



పీలేరు, మార్చి 25 ప్రభాతవార్తః ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తూ దేశానికి ప్రమాదకరంగా మారిన ఎన్డీఏ కూటమితోపాటు రాష్ట్రంలో వైసీపీని ఓడించాలని బీజేపీని ఓడించకపోతే ప్రజాస్వామ్యంలో ఇవే చివరి ఎన్నికలు అవుతాయని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నియోజకవర్గ ఇన్‌చార్జి సాంబశివ ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సీపీఐ కార్యాలయంలో సీపీఐ, పీలేరు పట్టణ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మరోసారి కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమల్లోకి తెస్తారని ఆయన విమవర్శించారు. ఇప్పటికే మతం పేరుతో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున దాడులు చేస్తూ మైనారిటీలు దళితులను చంపుతున్నారని అటువంటి బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో పెద్ద ఎత్తున దాడులు చేస్తూ మైనారిటీలు, దళితులను చంపుతున్నారనిఅటువంటి బీజేపీని మరోసారి అధికారంలోకి రానీయకుండా అందరూ ఐక్యంగా కషిచేద్దామన్నారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ మతం పేరుతో చిచ్చు పెడుతోందని విమర్శించారు. బీజేపీ పాలన ఒక అరాచకమని మత ఉన్మాదాన్ని రెచ్చగొడుతూ స్వార్థ రాజకీయాలతో దేశాన్ని పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారనిఆరోపించారు.ప్రస్తుతంరాష్ట్రంలోపరిస్థితిఅప్పుచేయడంలో మొదటి స్థానం, ఆత్మగౌరవంలో ఆఖరిస్థానంలోఉందన్నారు. రాష్ట్రంలో బీజేపీకి ప్రత్యక్షంగా మద్దతు ఇస్తున్నతెదేపా, జనసేన పరోక్షంగా మద్దతు ఇస్తూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని మోడికాళ్ల వద్ద పెట్టిన వైసీపీని రానున్న ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు శ్రీనివాసులు, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలి



కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త: స్వచ్ఛంద సంస్థలు, యువత గుడ్‌ఫ్రైడే, బాబు జగ్జీవన్‌రామ్, డా.బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా నగరంలో రక్త దాన శిబిరాలు ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని ప్రముఖ కంటి వైద్యులు డా.ఎస్ఎండీ ఆసీఫ్, కడప మార్కెట్ కమిటీ డైరెక్టర్ రక్షణ వాలంటరీ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు పల్లెకొండు సంపత్‌కుమార్ అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సీనియర్ సభ్యులు రాయల్ కరీముల్లా ఆధ్వర్యంలో రక్తదానం ఒకరికి ప్రాణదానం అనే పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు చైతల్య తదితరులు పాల్గొన్నారు.

## 12వ డివిజన్‌లో బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ

కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త: కడప నగరంలోని 12వ డివిజన్ కృష్ణదేవరాయల కాలనీ ప్రాంతంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి రెడ్డప్పగారి మాధవిరెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా బాబూ స్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. వచ్చే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆడియో క్యాసెట్‌ను ఆవిష్కరించిన తులసిరెడ్డి



కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త: రాబోయే ఎన్నికల దృష్ట్యా సోమవారం వేంపల్లెలో మాజీ రాజ్యసభ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ మీడియా ఛైర్మన్ డా.ఎన్.తులసిరెడ్డి ఆడియో క్యాసెట్‌ను ఆవిష్కరించారు. ఇందులో పాటలు, ప్రసంగాలు, నినాదాలున్నాయి. ఒకేంద్రంలో బీజేపీ అధికారం నుంచి దించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాల్సిన చారిత్రాత్మక అవసరం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, అమర్, ఉత్తన్న, తిరుపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేష్, వేమయ్య, రాజా, బద్రీ, మాస్, సయ్యద్, మదర్‌బాషా, రాజు, రవి, కుక్కల రాజా తదితరులు పాల్గొన్నారు.

## డ్వామా పీడీ వైసీపీకి అనుకూలంగా పని చేస్తున్నారు

## - టీడీపీ రాష్ట్రష కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్



కడప వైద్యవిభాగం, మార్చి 25, ప్రభాతవార్త: వైసీపీ ఎంపీ అవినాష్‌రెడ్డి చెప్పినట్లు డ్వామా పీడీ యధుభూషణ్‌రెడ్డి ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. సోమవారం హరిటవర్స్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత తేదీలు వేసి ఉద్యోగులను బదిలీ చేస్తున్నారని విమర్శించారు. పీడీ అవినీతిపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. డ్వామా పీడీ ఎన్నికల కోడ్‌ను పాటించడం లేదని పేర్కొన్నారు. కడపలో త్రీస్టార్ పోలీసు ఉద్యోగి కనుసన్నల్లో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఎన్నికల కమిషన్ అశోక్‌రెడ్డిపై చర్యలకు ఉపక్రమించాలని కోరారు.ఇప్పటికే ఎన్నికల కమిషన్‌కు సీఐపై ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు పీరయ్య, జనార్ధన్, నాగరాజు పాల్గొన్నారు.

## దుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

బద్వేలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త : పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మఆలయంలో వెలసిన శ్రీ దుర్గాసమేత మలేశ్వరస్వామి బ్రహ్మసూత్ర శివలింగ స్వామివారికి సోమవారం ఆలయ పూజారీ ప్రదీప్‌కుమార్ శర్మఆధ్వర్యంలో తెల్లవారుజామునే వివిద రకాల ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు స్వామివారిని తెల్లవారుజాము నుంచే దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. అలాగే జయసిల్స్క్ అండ్ శారీస్ షాపు యజమాని దొంతంశెట్టి జయకుమార్ సతీమణి శిరీషతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ కమిటి సభ్యులు పబ్బతి చంద్రశేకర్, ఊరిబిండి మనోహర్‌రెడ్డి, బీరం రవిచంద్రారెడ్డి, నాగబూషణం, సుబ్బరాజాతో పాటు పలువురు కమిటి సభ్యులు పాల్గొన్నారు



## ఘనంగా వెంకటేశ్వర స్వామికి ప్రాకార రథోత్సవం



జమ్మలమడుగు, మార్చి 25, ప్రభాతవార్త: జమ్మలమడుగు పట్టణంలోని నారాపురం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సోమవారం పౌర్ణమి సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ప్రాకార రథోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ మరియు శ్రీవారి సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల వచ్చే పౌర్ణమి రోజు శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను టేకు రథంపై ఆసీనులు గావించి గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఆనంద ఉత్సవంలో గడిపారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఇన్‌స్పెక్టర్ మోహన్, అర్చకులు రాజేష్‌స్వామి, శ్రీవారి సేవా సమితి అధ్యక్షులు సుధాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి వెంకట కృష్ణుడు, కోశాధికారి గుర్రం శ్రీనివాసులు మరియు కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.

## మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిసిన అన్నమయ్య జిల్లా రజక సంఘం నేతలు



రాయచోటి గ్రామీణ, మార్చి 25, ప్రభాతవార్త: అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని ఎస్ఎన్‌కాలనీలో గల తెదేపా కార్యాలయంలో సోమవారం కడప, అన్నమయ్య జిల్లా రజక సంఘం నేతలు రాయచోటి నియోజకవర్గం టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కడప జిల్లా రజక సంఘం అధ్యక్షులు రవి, అన్నమయ్య జిల్లా రజక సంఘం అధ్యక్షులు రమేష్‌బాబు, ఉపాధ్యక్షులు రమణ, కార్యదర్శి శ్రీనివాసులు, నేతలు నటశేఖర, బాలరాజు, రెడ్డయ్య, చంద్ర, సహదేవ, కుమార్, ఆంజనేయులు, లక్ష్మీనారాయణ, వెంకటేష్, సుబ్రమణ్యం, సురేంద్ర, శివకుమార్ తదితరులు రాంప్రసాద్‌రెడ్డిని కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించి పలు విషయాలపై చర్చించి వవారికి సంపూర్ణ మద్దతు తెలిపారు.

## రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధికి సైనికుడిగా పని చేస్తా..

### విలేకరులతో మాట్లాడుతున్న రైల్వే కోడూరు

### జనసేన అభ్యర్థి భాస్కరరావు జనసేన అభ్యర్థి డాక్టర్ భాస్కరరావు.

రాజంపేట అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త

రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు అంకిత భావంతో కృషి చేస్తానని, మెరుగు పరిచే విషయంలో పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తానని ప్రజలు తనకు ఒక అవకాశం ఇవ్వాలని రైల్వే కోడూరు జనసేన అభ్యర్థి యనమల భాస్కరరావు కోరారు. రైల్వే కోడూరులో జనసేన,టిడిపి,బిజెపి ఉమ్మడి అభ్యర్థి గా విజయం సాధిస్తామని అన్నారు. సోమవారం తులసీరామ్ కళ్యాణ మంటపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై నమ్మకంతో జనసేన అభ్యర్థిగా ప్రకటించినందుకు పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు . జనసేనాని ఆశీస్సులతో తప్పక మంచి మెజారిటీతో విజయం సాధిస్తానని ఆయన భీమా వ్యక్తం. పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చినందువల్లే పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు . జనసేన అభ్యర్థిగా కాకుండా జన సైనికుల్లో ఒకరిగా తాను ఒక సైనికుని లాగా పనిచేసి రైల్వే కోడూరులో ఘన విజయం సాధిస్తామన్న నమ్మకం ఉందన్నారు. రాష్ట్రంలోనే కాకుండా దేశంలోనే రైల్వేకోడంటే ఏమిటో తెలిసే స్తాయికి తీసుకువెళ్లేందుకు ప్రజల అవకాశం ఇవ్వాలని కోరారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని అన్నారు.తెలుగుదేశం, బిజెపి,జనసేన ఉమ్మడి అభ్యర్థిగా ఎంపిక చేశారని అన్ని పార్టీల మద్దతుతో గెలిచి ఐదు మండలాల అభివృద్ధికి నిరంతరం పాటు పడతానని అన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా నేతల అందరి సహకారంతో విజయం సాధిస్తాం అన్న నమ్మకం ఉందన్నారు. ఉమ్మడి అభ్యర్థిగా తనపై చూపుతున్న అభిమానాన్ని జీవితంలో మర్చిపోలేను అన్నారు. అభ్యర్థిగానే కాకుండా మీలో ఒకరిలా



## వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధిగా లక్కిరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి నియామకం

### నియామక పత్రాన్ని అందించిన ఎమ్మెల్యే రాచమల్లు



ప్రొద్దుటూరు, మార్చి 25, ప్రభాతవార్త: వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ప్రొద్దుటూరుకు చెందిన యువ నాయకులు లక్కిరెడ్డి పవన్‌కుమార్ రెడ్డిని నియమించారు. సోమవారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డిచేతులమీదుగా నియామక పత్రాన్ని ఆయన అందుకున్నారు. ఈ సంధర్భంగా లక్కిరెడ్డి పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధిగా నియమించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి,ఎంపీ అవినాష్ రెడ్డికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ అభివృద్ధికి రాబోయే ఎన్నికలలో అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా రాచమల్లుశివప్రసాద్ రెడ్డిని ఎంపీగా వైఎస్ అవినాష్ రెడ్డిని గెలిపించుకునేందుకు అహర్నిషలు కృషి చేస్తానని తెలిపారు.

## ప్రభుత్వ ఆదాయానికి గండి...

### అడ్డగోలుగా ఎర్రమట్టి తరలింపు

### మినీ చెరువును తలపిస్తున్న ప్రభుత్వ భూమి

సిద్దవటం,మార్చి 25,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కడప రాజంపేట జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న కనమలోపల్లి సమీపంలో సూమారు రెండు నెలల నుండి అక్రమంగా రాత్రి సమయంలో అక్రమంగా ఎర్రమట్టి ని తరలిస్తు భారీ ఎత్తున ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు ఎర్రమట్టి అక్రమ రవాణాకు అధికారుల పాత్ర ఉందా లేదా అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది ఏది ఏమైనా కడప రాజంపేట జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమంగా ఎర్రమట్టిని తరలించి ఒక మినీ చెరువుగా మార్చిన తమకేమి పట్టనట్లు ఉంటున్న అధికారుల తీరుపై అటుగా పోతున్న ప్రయాణికులు ప్రజలు మండిపడుతున్నారు ప్రభుత్వ ఆస్తులకు కాపాడాల్సిన అధికారులే ప్రభుత్వ ఆస్తులను అమ్ముకునే స్థాయికి చేరుకుంది పత్రికల కథనాల ద్వారా పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుపోయిన చలనం లేకపోయింది ఇప్పటికైనా ప్రభుత్వ ఆదాయానికి గండి కోడుతూ భారీ స్థాయిలో ఎర్రమట్టిని తరలిస్తున్న తీరుపై సండంధిత అధికారులలో చలనం ఉంటుందా లేదా అనేది వేచి చూడాల్సిన పరిస్థితి తలెత్తింది సదరు విషయం సిద్దవటం రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకోబోయిన చూద్దాం చేద్దాం అని మాటలకే సరిపెడుతున్నారు తప్ప ఎర్ర మట్టిని అక్రమ రావాణా చేసే వారిపై కొరడా ఘులిపించే దాఖలాలు కనపడడం లేదు ఇంతలా అక్రమంగా ఎర్రమట్టిని తరలించి మినీ చెరువుగా మార్చిన రెవెన్యూ అధికారులు మాముళ్ల మత్తులో తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరుపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి ఇటువంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు భావిస్తున్నారు.

## రెవిన్యూ ఆదికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి: మేడా విజయశేఖర్‌రెడ్డి

ఒంటిమిట్టమార్చి25ప్రబాతవార్త:చేనేత కుటుంబం ఆత్మహత్యకు కారకులౌన రెవిన్యూ ఆదికారులపైకఠిన చర్యలె తీసుకోవాలని రాజంపేటి టిడిపి నాయకులు మేడా విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. రెండు రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్న సుబ్బారావు కుటుంబసభ్యులను ఆయన పరామర్శించారు. ఈసందర్బంగా ఆయన మట్లాడుతూ ఈ సంఘటన నాకు చాలా భాదనుఎ కలిగంచిందని తెలిపారు. వారిపేరుతో వున్న 3 ఎకరాల భూమిని ఒంటిమిట్ట రెవిన్యూ ఆదికారులు ఆన్‌లైన్‌లో ఇతరుల పేరుతో మార్చారని ఆప్పులు బాదతో సదరు భూమిని అమ్ముకోవాలని ప్రయత్నస్తే కుదరలేదని దానితో మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పదుతున్నట్లు సూసైడ్ నోట్ రాసినట్లు తెలిసిందన్నారు.పాల సుబ్బారావు గారిపేరుతో ఉన్న భూమిని లంచం తీసుకోని ఇంకోకర పేరుతో మార్చి ముగ్గరి మరణానికి కారణమైన రెవిన్యూ ఆదికారుల పైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.2018-19లో పలు మార్లు రైతు బందు కూడా వారి ఆ కౌంట్‌ల్లో పడిందని 2017లోనే వాళ్ళపేరు మీద భూమి లేకుంటే 2018-19లో రైతు బందు ఎలా పడిందని ఆయన ప్రశ్నంచారు.ఈ మరనాలపైన పోలీస్ యంత్రాంగం సంపూర్ణ విచారణ చేసి కారకులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.సుబ్బారావు కుమార్తైకు ఆర్థిక సహాయం చేసి జీవితంలో స్ధిరపడే వరకు తాను ఆండగా వుంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చింతగింజల సుబ్రమణ్యం,దిలీప్‌కుమార్,బోగా శంకరయ్య, గంజి సుబ్బరాయుడు,నాగముణి రెడ్డి,చేవూరి బాలాంజనేయులు,జింక శివ,ఎమ్‌వి రమణ,శ్రీహరి, ఆవ్వారు మహేంద్రా, పలుకూరి దత్తాత్రేయ,జింక ఓబులేసు,రాముయాదవ్,బావణసిదాస్,కడప సుబ్బరాయుడు,ప్రతాప్‌రెడ్డి,సత్య, హరీష్,సాతపల్లి వెంకి,ఎల్లమ్మరాజుపల్లి శ్రీనివాసులరెడ్డి,చుక్క కోండయ్య,నాగరాజు,మండలనాయకులు తదితరులుపాల్గోన్నారు.

## వీరభద్రాలయంలో ఘనంగా పల్లకి ఉత్సవం



రాయచోటి గ్రామీణ, మార్చి 25, ప్రభాతవార్త: పట్టణంలోని భద్రకాళీ సమేత వవీరభద్రాలయంలో సోమవారం మాఘ పౌర్ణమి సందర్భంగా పల్లకి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా భద్రకాళీ సమేత వవీరభద్రుడి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలు పట్టువస్త్రాలతో సర్వాంగ సందరంగా అలంకరించి పల్లకి ఉత్సవంపై ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ మాఢవీధుల్లో స్వామి వారికి ఉత్సవాన్ని ఆలయ కమిటీ ఛైర్‌పర్సన్ పోలంరెడ్డి విజయమ్మ, ఆలయ ఈవో డీవీ రమణారెడ్డిల ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్య, కృష్ణయ్య స్వాములు వేదమంత్రాలతో మాఢవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అర్చక స్వాములు ఆలయానికి వచ్చిన భక్తులందరికీ అర్చనలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు.

## కమనీయంగా శ్రీనివాసుని కళ్యాణ మహోత్సవం

### :గరుడవాహనం పై భక్తులకు దర్శనమిచ్చిన శ్రీనివాసులు

### స్వామివారి గ్రామోత్సవం వెంట అలరించిన కోలాటం





బద్వేలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :

శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఈవో శివయ్య, ట్రస్ట్‌బోర్డు చైర్మన్ మెంటా అశోక్‌కుమార్, పలువురు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పలు రకాల విశేషపూజలు నిర్వమించారు. అలాగే శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండవగా నిర్వహించారు. అలాగే స్వామి వారు గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఇందులో భాగంగా స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. గ్రామోత్సవంలో అలరించిన కోలాటం: శ్రీ లక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారి గరుడోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. గరుడోత్సవంలో ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లలిత, స్టేట్ ఉపాధ్యక్షురాలు కొండపల్లి దేవి, సెక్రటరీ గంగిశెట్టి ధనలక్ష్మితోపాటు పలువురు మహిళలఆధ్వర్యంలో వైభవంగా స్వామివారి వెంట కోలాటం కార్యక్రమాన్ని నిర్వహించారు. అడుగడుగునా స్వామివారికి నీటిని వారు పోస్తూ కాయకర్పూరం సమర్పిస్తూ తమ భక్తినిచాటుకున్నారు. ఈ కార్యక్రమంలో తులసి వరలక్ష్మి, గొంట్ల కుమారి, మాజీ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ, వసుంధర, బచ్చు నాగలక్ష్మి, శారద, కళ్యాణి, జూటూరు మల్లీశ్వరి, సముద్రాల సత్యావతితో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు , భక్తులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణానికి విచ్చేసే భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేయాలి



ఒంటి మిట్ట మార్చి 25 ప్ర బాత వార్త:ఒంటి మిట్ట కోదండరామస్వామి కల్యాణానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఆసౌకర్యాం కలుగకుండా టిటిడి , జిల్లా ఆదికారులువిస్తృత ఏర్పట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ విజయరామరాజు తెలిపారు. సోమవారం స్ధానిక పరిపాలన భవనంలో జిల్లా కలెక్టర్ విజయరామరాజుతో కలిసి టిటిడీ జెఈవో వీరబ్రహ ్మం, జిల్లా పోలీసు ఆదికారిసిద్దార్ధ్‌కౌశిల్ తో సమీక్ష సమావశం నిర్వహించారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ విజయరామరాజు మాట్లాడుతూ విస్తృత ఏర్పట్లలో బాగంగా భద్రత, పర్కింగ్,ఆన్న ప్రసాదాల పంఫిణి,తాత్కాలిక మరుగుదోడ్లు నిరంతర విద్యుత్ సరఫరా, ప్రధమ చికిత్స కేంద్రాలు,ఆర్టీసి బస్సులు, సైన్‌బోర్డులు, పారిశు ధ్యం, పబ్లిక్ ఆడ్రస్ సిష్టం తదితర విబాగాలపై సమీక్షించిపలు సూచనలు చేశారు. టిటిడి జెఈవో వీరబ్రహ్మం మాట్లాడుతూ టిటిడిలోని ఆన్ని విబాగాలు జిల్లా యంత్రాంగం పోలీసులు సమిష్టి కృసి చేసి ఒంటిమిట్ట కోదండరామస్వామిబ్రహ్మోత ్సవాలను విజయవంతం చేయాలిన ఆదికారులను కోరారు.గతంలోజరిగిన లోటుపాట్లను సవరించుకుని కల్యాణన్ని ఆంగరంగవైభవంగా నిర్వహించాలన్నారు. ఆన్ని విభాగాల ఆదికారులు సమన్వయం చేసుకోని బ్రహ్మోత్సవాల ఏర్పట్లను వేగవంతంగా పూర్తిచేయాలన్నారు.ఏప్రిల్ 16వతేదీ ఆంకురార్పణ,17న శ్రీరామనవమితోస్వామి వారిబ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతా యాన్నారు.20న హనుమంతు వాహనం,21న గరుడసేవ,22న సీతరాముల కల్యాణం ఆత్యంత ఆద్భుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 23న రదోత్సవం, 25న చక్రస్నానం, 26న ఌ ౢ ౘ ౖ ౫ ౕ ౨ ౧ ౦ జరుగుతాయాన్నరు. జిల్లా ఎస్పీ సిద్దార్ధ్‌కౌశల్ మాట్లాడుతూ టిటిడి విజిలెన్స్ సిబ్బంది,జిల్లా పోలీసు యంత్రాంగంకలిసి కట్టుదిట్టమైన శద్రతా ఏర్పట్లుచేస్తారన్నారు. ఆవసరమైనఆన్ని ప్రాంతాలలో సిసి కెమరాలు ంంట్రోల్ రైం ఏర్పాటు తదితర ఆంశాలపై ఆదికారులకు సూచనల ు చేశారు. ఈ కార్యక్రమం లో.ఆయింట్‌కలెక్టర్ గణేష్‌కుమార్,కడప మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌చంద్,ఆసిసె ంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, టిటిడి సివిఎస్కో నరసింహాకిషోర్,ఎస్వీబిసి సిఈవో షణ్ముఖ కుమార్,ఛీఫ్ ఇంజనీర నాగేశ్వరావు, డిప్యూటీ ఈవో నటేష్‌బాబు, వివిధ శాఖల ఆదికారులు, జిల్లా ఆదికారులు టిటిడి ఆదికారులుపాల్గోన్నారు.



## జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ డైలీ రిపోర్ట్..!

### 201 ఫిర్యాదులకు 199 పరిష్కారం -రూ.18,15,420 నగదు, రూ.9,53,170 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువుల సీజ్



కడప, మార్చి 25 : జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై.. మొత్తం 201 ఫిర్యాదులు అందగా.. 199 ఫిర్యాదులకు పరిష్కారం అందించామని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై వేర్వేరు ఫిర్యాదు వేదికల ద్వారా అందిన ఫిర్యాదులపై జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవడం జరుగుతోంది. అందులో భాగంగా.. 25-03-2024 (సోమవారం) మధ్యాహ్నం 12 గంటలకు.. జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్.. ఫిర్యాదుల పరిష్కార నివేదికను విడుదల చేయడం జరిగింది. మొత్తం 201 ఫిర్యాదులు అందగా.. 199 ఫిర్యాదులకు పరిష్కారం అందగా రెండు ప్రోగ్రెస్ లో ఉంది. ఆ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.ప్రింట్ మీడియా ద్వారా 45 ఫిర్యాదులు అందగా.. 45 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. కంప్లైంట్ మానిటరింగ్ యాప్/సీఈవో ద్వారా 23 ఫిర్యాదులు అందగా.. 23 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. డిస్ట్రిక్ట్ కాల్ సెంటర్ ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది.ఎన్. జి.పి.ఎస్.(1950) ద్వారా 3 ఫిర్యాదులు అందగా.. మూడింటిని పరిష్కరించడం జరిగింది.ఎన్.జి.ఎస్.పి (సిటిజన్) యాప్ ద్వారా 110 ఫిర్యాదులు అందగా 109 పరిష్కరించడం జరిగింది. సోసియల్ మీడియా ద్వారా 8 ఫిర్యాదులు అందగా... 7 పరిష్కరమయ్యాయి.ఎలెక్ట్రానిక్ మీడియా ద్వారా 5 ఫిర్యాదులు అందగా.. 5 ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది.లి ఆఫ్ లైన్ ద్వారా 4 ఫిర్యాదులు అందగా.. 4 పరిష్కారమయ్యాయి.ఎఫ్.ఎస్.టి., ఎస్.ఎస్.టి., పోలీసు ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్ ద్వారా చేపట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటి (25-03-2024)వరకు.. జిల్లా వ్యాప్తంగా రూ.18,15,420 ల మేర నగదు, రూ.9,53,170 ల విలువైన లిక్కర్, ఇతర వస్తువులను సీజ్ చేయడం జరిగింది. అలాగే 95 ఎఫ్.ఐ. ఆర్ కేసులు నమోదు చేయడం జరిగింది.

